మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

28 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

- మార్చి 18నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు టెన్త్ విద్యార్థులకు
- పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 20 : ఇంటర్, టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను అదనపు కలెక్టర్ సీతారామారావు ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తారని చెప్పారు. టెన్త్ వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు కొనసాగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారికి సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డీఈవో గోవిందరాజులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, డీటీవో చిన్న బాలు, డీపీవో కృష్ణ, డీపీఆర్‌వో కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖాధికారులు ఉన్నారు.

పీవీ నర్సింహారావు చిరస్మరణీయుడు

వట్టెం వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న పీవీ తనయుడు ప్రభాకర్‌రావు

- పీవీ ప్రభాకర్‌రావు

బిజినేపల్లి, ఫిబ్రవరి 20 : మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు చిరస్మరణీయుడని, ఆయన వ్యక్తి కాదు.. శక్తి అని ఆయన కుమారుడు పీవీ ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెంలో వేంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సమీపంలోని నవోదయ పాఠశాలను సందర్శించారు. ఆయన వెంట అనంతనర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భరత్‌కుమార్, భాస్కర్, భాస్కరాచారి ఉన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డీవో సుబ్రహ్మణ్యం

అచ్చంపేట, ఫిబ్రవరి 20 : రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అచ్చంపేట ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, నాయబ్ తాసీల్దార్లతో సమావేశమై మాట్లాడారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్నందున విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో తబిత, తాసీల్దార్లు, డీటీలు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన

రైతులకు డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న ఏవో

లింగాల, ఫిబ్రవరి 20 : మండలంలోని అవుసలికుంట శివారులో సాగుచేసిన వరి పంటలను మం గళవారం ఏవో నాగార్జున రెడ్డి పరిశీలించారు. తన సాంకేతిక పద్ధతుల్లో డ్రోన్‌తో మందులు పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. డ్రోన్‌ల ద్వారా మందులు స్ప్రేచేయడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయుడి బ్రహ్మోత్సవాలు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 20 : మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, పుణ్యాహవాచనంతో పాటు అభిషేకాలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేదపండితులు కృష్ణమూర్తి, గంగాధరశర్మ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, MOHAMMED SADIQ S/o MOHAMMED BABAR, R/o H.No: 5-4-85/F/19/1-A,Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Son name changed from SHAIK MOHAMMED ABDUL RAHMAN (old name) to SHAIK MOHAMMED ALI (new name).
NT-MBNR

CHANGE OF NAME
★ I, MOHAMMED SADIQ S/o MOHAMMED BABAR, R/o H.No: 5-4-85/F/19/1-A, Tayyab Nagar, Ramaiah Bowli, Mahabubnagar Town and Dist. T.S., hereby state my Daughter's name changed from SHAIK ARFA ANAM (old name) to SHAIK SHIFA TABASSUM (new name).
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రతి పల్లె, వార్డులో తిరుగుతా

- నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించం
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- రూ.7.22కోట్లతో కొల్లాపూర్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

కొల్లాపూర్: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 20 : మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకుగానూ 2024-2025 ఆర్థిక సంవత్సరం రూ.7.22కోట్ల అంచనా బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ విజయలక్ష్మీచారి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో బడ్జెట్‌పై కౌన్సిలర్లు చర్చించి ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరు కాగా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కమిషనర్ శ్రీనివాసన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహెముదా బేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంచనా ఆదాయ వివరాలు, ఖర్చుల వివరాలను ఆంశాల వారీగా చదివి వినిపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కొల్లాపూర్ తాలూకాలోని మూడు లక్షల జనాభాకు ఎన్నో సమస్యలుంటాయి. వాటి పరిష్కారం కోసం కొల్లాపూర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా నలుగురు అధికారులను నియమించానన్నారు. సమస్య ఉన్న వారు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేస్తే వాటికి పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి పల్లె, వార్డులో తిరిగామని, ఇప్పుడు కూడా ఉదయం 7 గంటల నుంచి గ్రామాల్లోకి వస్తానన్నారు. కార్యాలయాలు, జిల్లాతోపాటు రాష్ట్రమంతటా పర్యటనలు చేస్తామని చెప్పారు. ప్రజలకు నష్టం వాటిల్లే పద్ధతులుంటే అంగీకరించమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగైందని, అందుకోసమే ప్రజలు మార్పును కోరుకున్నారని పేర్కొన్నారు. ఎవరైనా తన పేరు చెప్పి నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించమని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అచ్చంపేట, ఫిబ్రవరి 20 : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి కార్యకర్తలకు మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించగా మంత్రి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రతీ కార్యకర్త నడుం బిగించాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ వాటి గురించి వివరిస్తూ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, మాజీ ఎంపీ జగన్నాథం, శివసేనారెడ్డి, మల్లాది, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తా

నాగర్‌కర్నూల్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 20 : నియోజకవర్గంలోని లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిగార్డెన్‌లో అధికారికంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొని మాట్లాడారు. లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. తమ హయాంలో గిరిజనుల అభివృద్ధి కొనసాగుతుందని, ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ రూ.కోటి నుంచి రూ.2కోట్లకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఏడాది నాటికి జిల్లా కేంద్రంలో బంజారా భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు పట్టణంలో నిర్వహించిన లంబాడీల ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'పాలిటెక్నిక్'తో ఉజ్వల భవిష్యత్

కోసా ప్రధాన కార్యదర్శి శశికాంత్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శశికాంత్

కోడేరు, ఫిబ్రవరి 20 : పాలిటెక్నిక్ విద్యతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండడం వల్ల ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కోసా ప్రధాన కార్యదర్శి శశికాంత్ అన్నారు. కోడేరులోని మోడల్ పాఠశాల, కేజీబీవీ, జెడ్పీ హైస్కూల్, మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలల్లో పాలిటెక్నిక్ విద్యపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఐ జగదీశ్ ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాయిమేధ కోచింగ్ సెంటర్ సహకారంతో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ మెటీరియల్‌తోపాటు హాస్టల్ వసతితో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఏప్రిల్ 3న కొల్లాపూర్‌లో మెరిట్ టెస్టు నిర్వహిస్తున్నామని, ఉత్తీర్ణులైన వారి కి కోచింగ్‌తోపాటు మెటీరియల్, హాస్టల్ వసతి కల్పిస్తామని చెప్పారు.

పెంట్లవెల్లిలో ..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని కొండూరుతోపాటు మండలకేంద్రంలోని జెడ్పీ బాలురు, బాలికల పాఠశాలల్లో కోసా సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోసా ప్రధాన కార్యదర్శి శశికాంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి ఆవులను కాపాడుకుందాం

- జిల్లా పశువైద్యాధికారి రమేశ్

పెద్దాపూర్‌లో టీకాల పంపిణీని ప్రారంభిస్తున్న డాక్టర్ జీవీ రమేశ్

వెల్దండ, ఫిబ్రవరి 20 : ఆరోగ్య జాగ్రత్తలు పాటించి రోగాల బారిన పడకుండా పాడి ఆవులను కాపాడుకుందామని జిల్లా పశువైద్యాధికారి రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాపూర్‌లో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో క్రాస్‌బీడ్ జెర్సీ ఆవులకు, 3 నెలలు దాటిన దూడలకు థైలిరియా రోగ నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవీ రమేశ్ పాల్గొని టీకాల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో నరేష్‌రెడ్డి, రియాజ్, నరసింహ, గోపాల మిత్రలు బాలు, సాయిబాబా, విశాల్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 20 : మండలంలోని తాండ్ర గ్రామంలో మంగళవారం గుండూరు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో 220 ఆవులకు తైలేరియా వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంతది లక్ష్మి, ఆంజనేయులు, ప్రణీత, కిరణ్, నరేశ్, వెంకటేశ్,ధర్మేందర్ ఉన్నారు.

ఆవులకు టీకాలు వేయించాలి

చారకొండ, ఫిబ్రవరి 20 : క్రాస్‌బీడ్ ఆవులకు టీకాలకు తైలేరియా టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి శివకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో 80 క్రాస్‌బీడ్ ఆవులకు తైలేరియా టీకాలు పంపిణీ చేశారు. 500 థైలేరియా టీకాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వీఎల్‌వో షేక్ మదర్‌య పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 20 : మండలంలో పశువులకు తైలేరియా టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నది. మంగళవారం ఆవంచ, గుమ్మకొండ, ఇప్పలపల్లి గ్రామాల్లోని 69 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు శ్రావణి, శివరాజ్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ సెంటర్‌లో 'పీఎం ఉచ్చతర్ శిక్ష అభియాన్'

కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 20 : పట్టణంలోని పీజీ సెంటర్‌లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'పీఎం ఉచ్చతర్ శిక్ష అభియాన్' కార్యక్రమాన్ని మంగళవారం ప్రిన్సిపాల్ మార్క్ పోలోనియస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు వీడియోలో వీక్షించారు. ఈ కార్యక్రమం కింద పాలమూరు యూనివర్సిటీకి రూ.100కోట్లు మంజూరు చేసిన సందర్భంగా పీఎం మోదీకి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులను మౌలిక వసతుల కల్పనకు, పరిశోధనా రంగానికి, విద్యార్థుల శ్రేయస్సుకు ఉపయోగిస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు పాలమూరు యూనివర్సిటీకి ఇంత మొత్తంలో నిధులు రావడం ఇదే మొదటిసారి అని తెలిపారు.

పాఠశాలల్లో తల్లిదండ్రుల పాదపూజ

పాదపూజలో పాల్గొన్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 20 : జిల్లా కేంద్రంలోని ఈశ్వర్‌కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లీవింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి విశిష్టత, ప్రేమాభిమానాలు తదితర విషయాలను వివరించారు. ఆ తర్వాత తల్లిదండ్రులకు విద్యార్థులతో పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై..

ఉప్పునుంతల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈవో రామారావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెల్లెలిపై కత్తితో అన్నయ్య దాడి

అచ్చంపేట, ఫిబ్రవరి 20 : చెల్లెలిపై అన్న కత్తితో దాడి చేసిన ఘటన అచ్చంపేటలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం మేరకు.. అచ్చంపేట మండలంలోని చౌటపల్లితండాకు చెందిన ఓ యువతి పట్టణంలోని ఓ కాలేజీలో ఇంటర్ చదువుతున్నది. ఈ క్రమంలో గుంపన్‌పల్లితండాకు చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడగా స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఇరువురు పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకోగా అమ్మాయి మైనర్ కావడంతో ఆమె కుటుంబసభ్యులు ఒప్పుకోలేదు. కాగా ఇరు కుటుంబాలు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టుకున్నారు. కాగా మూడురోజుల కిందట సదరు అబ్బాయి చౌటపల్లితండాకు వచ్చి అమ్మాయిని తీసుకెళ్లినట్లు మైనర్ కుటుంబసభ్యులు ఆ రోపించారు. కాగా అమ్మాయి సోదరుడు మంగళవారం తన చెల్లెలి మనసు ఎలాగైనా మార్చి ఇంటికి తీసుకురావాలని భావించి గుంపన్‌పల్లికి వెళ్లాడు. ఈక్రమంలో తన చెల్లెలితో మాట్లాడుతుండగా అబ్బాయి కుటుంబసభ్యులతో వాగ్వాదం మొదలై ఘర్షణకు దారి తీసింది. దీంతో అమ్మాయికి వెనుకభాగంలో కత్తి తగిలి గాయం కావడంతో గ్రామస్తులు అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంత ర ం నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు త రలించారు. ఘటనలో మైనర్ సోదరుడితోపాటు మైనర్‌ను ప్రేమ పేరుతో వంచించిన స దరు అబ్బాయిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాములు వెల్లడించారు.

బీఆర్ఎస్‌పై ఆరోపణలు తగవు

వంగూరు, ఫిబ్రవరి 20 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేయలేని స్థితిలో ఉన్న ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, యువనాయకులు ఆనంద్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో విమర్శించారు. రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పటికే రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు.

22న జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 20 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా కబడ్డీ జట్టుకోసం క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, యాదయ్యగౌడ్ తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు క్రీడాకారుల ఎంపిక ప్రారంభమవుతుందని చెప్పారు. ఎంపికల కోసం వచ్చే క్రీడాకారులు 85 కిలోల లోపు బరువు కలిగి ఉండి, తమ ఆధార్‌కార్డుతో మోహన్‌లాల్, రాఘవేందర్‌లను సంప్రదించాలని వారు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికల కోసం వచ్చే క్రీడాకారులు 9912524385, 9866722480 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని వారు సూచించారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

వెల్దండ, ఫిబ్రవరి 20 : మండలంలోని కొత్రతాండ వద్ద మంగళవారం సేవాలాల్ జయంతిని స్థానిక బీఆర్ఎస్ యువనాయకుడు నిశాంత్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంజిత్‌నాయక్, శక్కు, భీమ్లా, ప్రశాంత్‌నాయక్, సంతోష్, విజయ్ ఉన్నారు.

గీతకార్మికులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి

వెల్దండ, ఫిబ్రవరి 20 : ఈత, తాటి వనాలు అంతరించిపోవడంతో ఉపాధి కోల్పోయిన కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం రూ.5లక్షల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్రలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని గౌడసంఘం క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లాజీ గౌడ్ , నాగేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తాసీల్దార్‌గా విజయ్‌కుమార్

కోడేరు, ఫిబ్రవరి 20 : కోడేరు తాసీల్దార్‌గా కె.విజయ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తాసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన సైదులు యాదాద్రి జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ నుంచి విజయ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు.

శ్రీశైల మల్లన్న సేవలో కంచి పీఠాధిపతి

శ్రీశైలం, ఫిబ్రవరి 20 : శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను మంగళవారం కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీ మహాస్వామి దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న పీఠాధిపతికి ఏపీ దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో పంచామృత అభిషేకాలు, బిల్వార్చన అనంతరం అమ్మవారి ఆలయంలో హారతులు అందుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మఠం విరూపాక్షయ్య, విజయలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మీసావిత్రమ్మ, మధుసూదన్‌రెడ్డి, ధర్మరాజు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

అమ్రాబాద్, ఫిబ్రవరి 20 : మండలంలోని మాచారం సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిం చే ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పా ల్గొనాలని కోరారు. అదే విధంగా జిల్లాస్థాయి అడుగుల భజన పోటీలు, తాలుకాస్థాయి కో లాటం పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపా రు. విజేతలకు వేర్వేరుగా ప్రథమ బహుమతి రూ.25,016, ద్వితీయ బహుమతి రూ. 15,016, తృతీయ బహుమతి రూ. 10,016లను అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ జలంధర్‌రెడ్డి అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజూ అన్నదానం ఉంటుందని, భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 20 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పోతిరెడ్డిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై భాస్కర్‌రెడ్డి కథనం మేర కు.. పోతిరెడ్డిపల్లికి చెందిన శ్రీరాము లు(46) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు తెలిపారు. నొప్పిని భరించలేక మంగళవారం తెల్లవారుజామున ఇంటిఎదుట ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నా రు. మృతుడి కుమారుడు మణికంఠ ఇచ్చిన ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.